Reg. No. 1118.

Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. ✱ ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 8-12-42 ✱ No. 223

ఆక్సిసు సేనలకు స్పెయిను దారి ఇవ్వదు

హిట్లరుకు ఫ్రాంకో హెచ్చరిక

మొరాకో రేడియో ప్రకటన

లండను, డిశంబరు 7:—

ఆఫ్రికాలో ఉన్న ఆక్సిసుసేనలకు సహాయంగ సేనలను స్పెయినుమీదుగ తీసికొనిపోవలెనని ప్రయత్నించినచో, యెదురుదాడి జరుగునని జెనరలు ఫ్రాంకో హిట్లరుకు హెచ్చరిక చేసినట్లు యీ రాత్రి మొరాకోరేడియో ప్రకటించింది.

జర్మనుఅధికారుల ఉద్దేశము లెట్టివో ఆవివరాలన్నిటినీ జర్మను ప్రతినిధులు యీమధ్య ఫ్రాంకోకు తెలియజేసినట్లు అధికారవర్గమునుండి వార్త బైటికి పొక్కినట్లుగూడా ఆ రేడియో చెప్పెను.

అమెరికానుంచి ఆహారపదార్థాలు అనితంగా ఉత్తరాఫ్రికాకు వచ్చి చేరుచున్నట్లును ఆ రేడియో వార్తలోనే కలదు.

లిన్లిత్గోప్రభువే మరో ఆరుమాసాలు వైస్రాయి

బ్రిటిషుప్రభుత్వప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 8:—

బ్రిటిషుప్రధాని కార్యాలయంనుండి యీ క్రింది ప్రకటన నేడు వెలువడెను.

"లిన్లిత్గో ప్రభువుగారిని, పి. సి. కే. టి. జి. యం., యస్. ఐ. జి. యం. ఐ. ఇ. 1943 అక్టోబరుదాకా మరివక ఆరుమాసాలు ఇండియా వైస్రాయిగాను, గవర్నరు-జెనరలుగాను ఉండవలెనని బ్రిటిషుప్రభుత్వము సార్వభౌముని అంగీకారముతో కోరగా వారు అందుల కంగీకరించిరి. ఈ సందర్భమున బ్రిటిషు ప్రభుత్వమువారు లిన్లిత్గోప్రభువుగారియందు గల సంపూర్ణ విశ్వాసమును ప్రకటించుచున్నారు."

[లిన్లిత్గో ప్రభువుగారు 1936 సంవత్సరం ఏప్రిలు 18 వ తేదిన ఇండియా గవర్నరు-జెనరలు ఉద్యోగము స్వీకరించిరి. వీరి ఉద్యోగకాలపరిమితి 5 సంవత్సరములు అనగా 1941 సంవత్సరం ఏప్రిలు 18 వ తేదితో అంతమొందియుండవలెను. కాని ఒక్కొక్క సంవత్సరం చొప్పున రెండు పర్యాయాలు వీరి ఉద్యోగ కాలపరిమితి హెచ్చింపబడెను. 1943 సంవత్సరం ఏప్రిలు 18 వ తేదిని వీరు ఉద్యోగం చాలించుకొనవలసి యుండును. కాని మరల ఆరుసెలలు ఉద్యోగకాలం ఈ ఉత్తరువువల్ల అధికం చేయబడినది. వీరు 1943 సం॥ అక్టోబరు 18 వరకు ఉద్యోగములో నుండెదరు. ఇటీవల వీరి రాజప్రతినిధియు ఇంతకాలము ఉద్యోగమున నుండలేదు.]

ఈనిర్ణయమునకు సందర్భకారణములు

లండను, డిసెంబరు 8:—

లిన్లిత్గో ప్రభువు మరొక 6 మాసాల వరకు అనగా వచ్చే అక్టోబరు మాసంవరకు ఇండియాకు వైస్రాయిగా నుండుటకు అంగీకరించినందువల్ల వారి స్థానే క్రొత్తగా ఎవరిని నియమించవలెనను సమస్య ప్రస్తుతం తొలగిపోయింది. ఇటీవల కొందరిని నియమిస్తే బాగుండునని పేర్లు సూచింపబడెను. కాని అదియంతయును కేవలం ఊహాప్రపంచానికి సంబంధించిన అంచనాలుగానే ఉన్నాయి అని రూటరు పార్లమెంటరీ విలేఖరికి వివరములు తెలిసినవి.

లిన్లిత్గో ప్రభువు మరొక ఆరుమాసాలు వైస్రాయి పదవిని వహించుటకు అంగీకరించెనను విషయము గతవారంలోనే తెలిసినది. క్రొత్త వైస్రాయి యింకొకరు రాకపూర్వమే కర్నాలు కుల్విన్లీగారు బొంబాయి గవర్నరుగా కొంతకాలం పనిచేసి వ్యవహారానుభవం సంపాదించుట మంచిదని తలంపబడెను. ఫెడరలుకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థానే క్రొత్తవారిని ఇంకొకరిని నియమించవలసిన తరుణం కూడా వచ్చింది. ఇండియా గవర్నమెంటు యొక్క హోంమెంబరగు సర్ రెజినాల్డు మాక్సువెలుగారి అధికారకాల పరిమితికూడా మార్చి నెలవాటికి ముగియును. ఈ మార్పులన్నియు ఒక్కమారుగా జరుగుటయున్నూ ఇన్నిపదవులలో ఒక్కమారుగా క్రొత్తవారిని నియమించుటయున్నూ ఎక్కువైన కార్యభారముగా నుండగలదు. అందువల్ల కొంత వ్యవహార సౌకర్యార్థము వైస్రాయిపదవిని వైస్రాయిను క్రొత్తవానిని నియమించడం పనియైనను తొలగిపోవు నిమిత్తమై లిన్లిత్గో ప్రభువునే మరొక ఆరుమాసాలు పనిచేయవలసినదని కోరిరి. ఆయన 6 సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా యీ వైస్రాయి పదవిలో ఉండి చాలా కార్యభారం నిర్వహించినారు. వారు తమ విశ్రాంతినికూడా వదులుకొని మరొక 6 మాసాలు పబ్లికు కృత్యవహార కార్యములను నిర్వహించుటకు అంగీకరించారు.

వెరల్ హార్బరుకు ప్రతిక్రియ

చుంకింగ్, డిసెంబరు 7:—

పెరల్ హార్బర్‌కు ప్రతిక్రియగా అమెరికను విమానములు చీనా యం దలి జపాను స్థావరములపై దాడి గావించినట్లు పత్రికలు వ్రాయుచున్నవి. వివరము లింకను ప్రకటింపబడలేదు.

బూనాముట్టడి

విమానాలద్వారా న్యూగినికి కొత్త జపాను సేనలు

విమానయుద్ధంలో జపాను విమానాలకు నష్టం

నైర్ఋతిపసిఫిక్కు, డిసెంబరు 8:—

న్యూగినివద్ద భీకరవిమానపోరాటము జరిగెననియు ఆ పోరాటములో 20 జపానువిమానములు ధ్వంసంచేయబడెననియు అధికారరీత్యా ప్రకటింపబడెను.

బూనాముట్టడి

న్యూగిని, డిసెంబరు 7:—

రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాసెను:—

న్యూగినీలో అమెరికను సేనలు బూనాకు తూర్పుగా ముందుకు చొచ్చుకొనిపోయి జపాను సైనిక శ్రేణిని ఒకచోట ఛేదించినవి. అందువల్ల ఫలితమేమనగా బూనా గ్రామము మిత్రసేనలచే ముట్టడింపబడినట్లయినది. బూనా గ్రామములోనే ఇప్పుడు తీవ్ర పోరాటము జరుగుచున్నది. సముద్రతీరమునందు జపానువారు కొన్ని అవరోధములను నిర్మించి దానిచాటున మరఫిరంగులను అమర్చుకొనిరి. మిత్రసేనలు యీ ఫిరంగి స్థానములను ఒక్కటొక్కటిగాపట్టుకొనవలసి ఉన్నది. శనివారంరాత్రి సోపూటాకు సానందాకుమధ్య తీవ్రపోరాటము జరిగెను. ఫిరంగులు ఎక్కువగా కాల్చబడెను.

గోనావద్ద యుద్ధము

గోనాకున్నూ, కుమూసీనదికిన్ని మధ్య, ఆస్ట్రేలియన గస్తీ సైనికులతో జపానుసైనికులు పోరాడిరి. 20 మంది జపానుసైనికులు మరణించిరి వీరు క్రొత్తరకపు దుస్తులనధరించియున్నారు. దీనినిబట్టిచూడగా, క్రొత్త జపాను సైనికులు విమానాలమీద ఇచటికి తీసికొని రాబడుచున్నామని తెలియుచున్నది గోనాకు పశ్చిమంగాను ఉత్తరంగాను జపానుసైనికుల ముఠాలు కొన్ని ఇంకా అక్కడక్కడ మిగిలియున్నవి కాని, ఆస్ట్రేలియను సైన్యం గోనా గ్రామమునకు తూర్పుగాను పడమరగాను ముందుకు చొచ్చుకొని పోవుచున్నది.

జపానువిమానదాడి

15 జపాను బాంబువిమానాలు 16 జపాను పోరాటవిమానాలు డిసెంబరు 6 వ తేదీ సాయంకాలం పోపోంజెట్టా మీదకు దాడివెడలెను. కాని అచట విశేష నష్టమేమియు కలుగలేదు. జపానువారి సైనిక మకాములపై అమెరికను విమానాలు దాడివెడలి మరఫిరంగులను కాల్చెను. అమెరికను ఆకాశ దుర్గ విమానాలు రాబౌలు మీద బాంబులు వేసెను. అమెరికనువిమానాలుశత్రుదంగాయమరలిన చ్చెను.

డార్విను రేవుపై జపాను విమానదాడుల ఫలితం

డార్విను, డిసెంబరు 7:—

డార్విను రేవుపై జపాను విమానాలు 49 విమానదాడులను జరిపెను. నెరవి 10 లక్షల పౌనుల తూకము గల బాంబులు ఇంతవరకు వేయబడెను. అందువ ఫలితంగా కొలది భవనములు మాత్రం ధ్వంసమైనవి. గత ఫిబ్రవరి 19 తేదిని మాత్రము డార్విను రేవులోను నన్నకొన్ని నౌకలు ముంచబడెను. 125 జపాను విమానాలువచ్చి దాడిసల్పినప్పుడు ఆచటి విమానాశ్రయము ధ్వంసమైనది. అప్పుడు 68 జపాను విమానాలు పడగొట్టబడెను. 33 జపానువిమానములు చెడగొట్టబడెను. 250 జపాను సైమానికులు మరణించిరి. మిత్రమండలికి 17 పోరాట విమానాలు నష్టమయ్యెను. 4 గురు పైమానికులు నష్టమైరి.

బూమిశిస్తు రెమిషను

ఈ సంవత్సరం కూడ మామూలుప్రకారం ఇవ్వబడును

మద్రాసు ప్రభుత్వ నిర్ణయం

మదరాసు, డిశంబరు 7:—

మదరాసు ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

1942 ఫస్లీనుండి (1932-33) ప్రభుత్వంవారు ప్రతియేడు రయితులకు భూమిశిస్తు రెమిషనులు ఒసంగుచున్నారు ఫలసాయముల ధరలు తగ్గియున్నందున ఒసంగబడిన యీ శిస్తు తగ్గింపు సౌకర్యం వలన 1937-38 సం॥ నుండి ప్రభుత్వంవారి రాబడి సాలీనా సుమారు రూ 70 లక్షలు తగ్గుచుండెను.

ధాన్యాలధరలు

నేటి యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఫలసాయముల ధరలు పెరుగుచునే యున్నవి. రెండో రకం బియ్యం మణుగు రూ 3-8/10 చొ॥ 1932-33 లో వుండె, 1941-42 సం॥ లో రూ 5-53/100 వరకున్నూ, యితరవల రూ 7-56/100 వరకున్నూ పెరిగింది. వరిధాన్యము యితర ధాన్యముల ధరలుకూడ చాల పెరిగినవి. అట్లే నిలకడగ నుండగలవు. ప్రత్తిధర పెరిగింది, పంట వ్యాపారంకూడ బాగుండే సూచనలు గలదు. మొత్తంపై రయితుల కనుకూలంగా నుండేటట్లు ధరలు పెరిగియే యుండగలవు.

ప్రభుత్వనిర్ణయం

ధరలు పెరిగినందున భూమిశిస్తు రెమిషను సౌకర్యములు తొలగిం[illegible] న్యాయమే అనును. అయినను యీ ఫస్లీలో పైతులు ఈధరలు పెరిగిన లాభం పూర్తిగ పొందాలను ఉద్దేశంతో ప్రభుత్వంవారు ప్రతియేడు యిచ్చే రెమిషను స్థానంలోనే ఈయేడుకూడ యిస్తున్నారు.

నిష్పక్ష మహాసభ

సమావేశానికి అహ్వానములు

న్యూఢిల్లీ, డిసెంబరు 8:—

పక్షరహిత ప్రముఖుల స్థానసంఘసభ డిసెంబరు 12 వ తేదీన అలహాబాదులో సర్ సప్రూగారింట్లో జరుగుతుంది. మాస్టరు తారాసింగు, రాజా నరేశ్వరదయాళ్ నేట్, రాజగోపాలాచారి, సుబ్బరాయన్, బి. కె. సింగ్, రాయ్, డా॥ శచి, రానియారాం గారలు హాజరవుతారని అనుకుంటున్నారు. డిసెం 12 తే మధ్యాహ్నం 12 గం సమావేశం ప్రారంభమవుతుంది. సర్ ఎస్. ఎస్. సర్కారుగారు జబ్బుగా వుండుటవల్ల హాజరుగారు. డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీగారు స్థాయిసంఘ సభ్యునిగ హాజరవుతారు.

మద్రాసులో బియ్యం గిరాకి

గవర్నరువద్దకు మేయరు రాయబారము

క్లిష్టస్థితిని తొలగించ ప్రభుత్వం చేయుచున్న ఏర్పాటుల వివరణ

మదరాసు, డిశంబరు 8:—

మదరాసు నగరం మేయరు రా॥ బి॥ తాతులింగం ముదల్యారుగారు, కార్పొరేషను సభ్యులు తియాబాల్లు, హమీదుఖాను, వి. చక్రయ్యచెట్టిగార్లతో కలసి నిన్నమధ్యాహ్నము గవర్నరుగారిని సందర్శించి, మదరాసులో బియ్యం గిరాకిని గూర్చి ఒకగంటసేపు ముచ్చటించిరి.

బీదలకు బియ్యండిపోలు

కార్పొరేషను తీర్మానించిన విషయం దెల్పుచు, నగరం 40 డివిజనులలో ప్రభుత్వంవారు బియ్యం డిపోలు పెట్టి రూ 1 కి 5 పడులచొప్పుననైన విక్రయించాలనియు, ముఖ్యంగా పేదవారున్న తావులందు యీ డిపోలుండి తీరవలెననియు, యితర వస్తువులు ట్రిప్లికేను విక్రయించవచ్చునియు మేయరుగారు సూచించిరి. ఈ నగరానికి నెలకు 9 నుండి 10 వేల టన్నుల బియ్యం కావలసి యుండునని తెలిపిరి.

ఉప్పుడుబియ్యం సప్లై

కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంతాలనుండి ఉప్పుడుబియ్యం సుమారు 2000 టన్నులు మదరాసునకు తెప్పించబడినవి. అందు 1700 టన్నులు (అనగా 46 పర్ల బస్తాలు 19,110) అపుడే చేరినవనియు మేయరుగారికి తెలుపబడెను. మిగిలినవి రాగలవు. సాధ్యమైతే మరికొన్ని డిపోలను ట్రిప్లికేను స్టోరువారే తెరిచెదరని గవర్నరుగారు తెలిపిరి. ఉప్పుడు బియ్యం 1 రూ॥ కి 2¾ పడి చొప్పున యివ్వగలరనియు తెలుపబడెను.

సర్ జార్జి బోసు, కలక్టరు మారిసు, రివెన్యూబోర్డుసభ్యులు స్కాట్టుబౌను, మాస్టరు మనగార్లు చర్చలో పాల్గొనిరి.

ఎల్ ఆగీలా వద్ద యుద్ధసన్నాహములు

50 వేల జర్మనుసేన సిద్ధముగా నున్నది

లండను, డిసంబరు 7:—

లిబియాలో ఎల్ ఆగీలా ప్రాంతములో మెలు సేనాని 50 వేల జర్మను సేనను సిద్ధపరచియున్నాడని సైనికాధికారులు అంచనావేసిరని మొరాకోరేడియో నేటి రాత్రి ప్రకటించెను.

ఫిరంగుల యుద్ధం

రూటరు ప్రత్యేకవిలేఖరి యిట్లువ్రాయుచున్నాడు:—జనరలు మాంటుగా మెరీ సేనానాయకత్వంక్రిందనున్న బ్రిటిషుఅష్టమ సైన్యం జర్మనుసైన్యములతో డీకొనుచున్న సమయం. జర్మను సేనలు ఎల్ ఆగిలావద్ద సేలలో కొన్ని మందుగనులను మాటుపెట్టి కొన్ని తన్నులను నిర్మించుకొని వాని వెనుకమకాముచేసి బ్రిటిషుసైన్యము యొక్క దాడికై వెనుదెరలి ఎదురు చూచుచున్నారు. కొన్ని ప్రదేశాలలో ఉభయసేనలు ఫిరంగులు కాల్చుచున్నవి. బ్రిటిషు గస్తీ పటాలములు అక్కడక్కడ ముందుకు చొచ్చుకొనిపోవుటకు వీలైన అవకాశములను శోధించుచున్నవి. ఈ సంవత్సరారంభములో జర్మను సేనలు మొట్టమొదట ఎక్కడ కట్టుదిట్టము చేసికొనియుండెనో ఇప్పుడు కూడా అచటనే స్వస్థానములను బందోబస్తు చేసికొనియున్నవి.

అగీలాకు ఎదురుగా 25 మైళ్లదూరంలో కోస్తాపద్దనున్న మెర్సాబ్రెగా చుట్టుప్రక్కల జర్మనుసేన విడిసియున్నది. అక్కడినుండి జర్మనుసేనలు దక్షిణంగా విస్తరించి పశ్చిమంగా కొన్ని కొండలను గుట్టలను ఆధారముగా చేసికొని మకాము చేయియున్నవి. ఇచట నున్న కొండలు గుట్టలు ఒక్కొక్కచోట 250 అడుగుల ఎత్తుగా కూడా ఉన్నది.

బ్రిటిషు విమానదాడులు

బ్రిటిషు విమానాలు మెర్సాబ్రెగాకున్నూ టామెట్రోకున్నూ మధ్యనున్న శత్రువుల ఫిరంగుల స్థావరములపై నిన్న బాంబులువేసెను. జర్మనుల సైనిక రవాణానాపల మీద బ్రిటిషువిమానాలు ఎదురుదాడి సాగించెను. డిసెంబరు 6 తేదీ రాత్రి బిజెర్టా రేవు మీదను, అచటనున్న రైల్వేగుడ్సు స్టేషను మీదను పెట్రోలు కొలిమీదను బాంబులు వేయబడెను.

బూనాముట్టడి

న్యూగిని, డిసెంబరు 7:—

రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాసెను:—

న్యూగినీలో అమెరికను సేనలు బూనాకు తూర్పుగా ముందుకు చొచ్చుకొనిపోయి జపాను సైనిక శ్రేణిని ఒకచోట ఛేదించినవి. అందువల్ల ఫలితమేమనగా బూనా గ్రామము మిత్రసేనలచే ముట్టడింపబడినట్లయినది. బూనా గ్రామములోనే ఇప్పుడు తీవ్ర పోరాటము జరుగుచున్నది. సముద్రతీరమునందు జపానువారు కొన్ని అవరోధములను నిర్మించి దానిచాటున మరఫిరంగులను అమర్చుకొనిరి. మిత్రసేనలు యీ ఫిరంగి స్థానములను ఒక్కటొక్కటిగాపట్టుకొనవలసి ఉన్నది. శనివారంరాత్రి సోపూటాకు సానందాకుమధ్య తీవ్రపోరాటము జరిగెను. ఫిరంగులు ఎక్కువగా కాల్చబడెను.

గోనావద్ద యుద్ధము

గోనాకున్నూ, కుమూసీనదికిన్ని మధ్య, ఆస్ట్రేలియన గస్తీ సైనికులతో జపానుసైనికులు పోరాడిరి. 20 మంది జపానుసైనికులు మరణించిరి వీరు క్రొత్తరకపు దుస్తులనధరించియున్నారు. దీనినిబట్టిచూడగా, క్రొత్త జపాను సైనికులు విమానాలమీద ఇచటికి తీసికొని రాబడుచున్నామని తెలియుచున్నది గోనాకు పశ్చిమంగాను ఉత్తరంగాను జపానుసైనికుల ముఠాలు కొన్ని ఇంకా అక్కడక్కడ మిగిలియున్నవి కాని, ఆస్ట్రేలియను సైన్యం గోనా గ్రామమునకు తూర్పుగాను పడమరగాను ముందుకు చొచ్చుకొని పోవుచున్నది.

జపానువిమానదాడి

15 జపాను బాంబువిమానాలు 16 జపాను పోరాటవిమానాలు డిసెంబరు 6 వ తేదీ సాయంకాలం పోపోంజెట్టా మీదకు దాడివెడలెను. కాని అచట విశేష నష్టమేమియు కలుగలేదు. జపానువారి సైనిక మకాములపై అమెరికను విమానాలు దాడివెడలి మరఫిరంగులను కాల్చెను. అమెరికను ఆకాశ దుర్గ విమానాలు రాబౌలు మీద బాంబులు వేసెను. అమెరికనువిమానాలుశత్రుదంగాయమరలిన చ్చెను.

డార్విను రేవుపై జపాను విమానదాడుల ఫలితం

డార్విను, డిసెంబరు 7:—

డార్విను రేవుపై జపాను విమానాలు 49 విమానదాడులను జరిపెను. నెరవి 10 లక్షల పౌనుల తూకము గల బాంబులు ఇంతవరకు వేయబడెను. అందువ ఫలితంగా కొలది భవనములు మాత్రం ధ్వంసమైనవి. గత ఫిబ్రవరి 19 తేదిని మాత్రము డార్విను రేవులోను నన్నకొన్ని నౌకలు ముంచబడెను. 125 జపాను విమానాలువచ్చి దాడిసల్పినప్పుడు ఆచటి విమానాశ్రయము ధ్వంసమైనది. అప్పుడు 68 జపాను విమానాలు పడగొట్టబడెను. 33 జపానువిమానములు చెడగొట్టబడెను. 250 జపాను సైమానికులు మరణించిరి. మిత్రమండలికి 17 పోరాట విమానాలు నష్టమయ్యెను. 4 గురు పైమానికులు నష్టమైరి.

బొంబాయి షేరుమార్కెటు

బొంబాయి, డిసెంబర్ 7:—

జపానీయులు చిట్టగాంగును బాంబు చేసిన వార్త తెలిసినందున స్టాక్ ఎక్స్ఛేంజి ధరలు కొంత మందగించెను. అయితే టెక్సటైల్సు సెక్యూరిటీల వెల్ల నిలుకడతో నుండెను.



ఉచితము
"పెరల్ బ్యూటీ"

ప్రపంచములో 8 వ వింత

అనవసరమైన వెంట్రుకలను శాశ్వతముగా తీసివేస్తుంది. మా సిస్టర్లైన మందు "పెరల్ బ్యూటీ" వాడండి. దానిని ప్రతిరోజు వాడడంవల్ల మీజీవితకాలంలో అక్కడ వెంట్రుక మొలవదు. చర్మము మెత్తనమల్ వలె నునుపుగాను, అందంగాను వుంటుంది. ఇదికొన్నవారికి రు 1/8/- విలువగల, ఒకజత ఫ్యాన్సీ న్యూగోల్డు గాజులు పంపబడును. వెల బుడ్డి 1-టికి రు 2/- మూడుబుడ్లు రు 5/- పోస్టేజి ఉచితము. C (2-123)

BRAHMAPUTRA AUSHADHALAYA,
Halka No. 34, Lahore.

పెండరు నోటీసులు

పాలకొల్లు మునిసిపల్ ఏరియాలో 31-3-1943 వ తేది లోపుగా సుమారు రు. 18000/- కిమ్ముతుగల కంకరరోడ్లు వేయుటకు తీర్మానించిన పెండర్లు 5 వేరు వేరు గ్రూపులుగా రు. 12-12-1942 వ తేది సాయంత్రం 5 గంటలలోగా స్పెషల్ ఆఫీసరు గారిచే తీసుకొనబడును. ఒక్కొక్క గ్రూపు పెండరు ఫారములు స్పెసిఫికేషనులు వగైరాలు రు 2/-లు మునిసిపల్ ఆఫీసుకు జమకట్టిన మీదట సప్లయి చేయబడును. రు 6/-లు జమకట్టి తనపేరు కంట్రాక్టరుగా రిజిష్టరు చేయించుకొనిన గాని పెండరు దాఖలుచేయుట కర్హుడు కాకేరడు. యితర వివరములు ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

పాలకొల్లు మునిసిపాలిటీ 5-12-42 — బి. సూర్యనారాయణరావు, స్పెషల్ ఆఫీసరు.

మద్రాసు కార్పొరేషను

చిల్లరపనుల కాంట్రాక్టు నెం. 144 త్యాగరాయనగరలో శ్రీ త్యాగరాయరోడ్డు దక్షిణవైపు పాడుగునా, గచ్చుతో అర్చి కాలువ కట్టుట.

ఈపైన తెలిపిన పనికి కమీషనరు గారు ది 1942 సం॥ డిశెంబరు 16-వ తేదీ బుధవారం మధ్యాహ్నం గం 3 ల వరకు పెండర్లు తీసుకొందురు.

పెండర్లు నిర్ణీతఫారములలో పంపవలెను. స్పెషల్ యింజనీయరుగారిదగ్గర ఒక్కొక్క ఫారానికి రు 3 లు చొప్పున చెల్లించి ఫారములు తీసికొనవచ్చును.

కార్పొరేషను ఖజానాలో రు 500 లు పెండరు డిపాజిట్టుక్రింద చెల్లించి పనులు నారసీదును ప్రతి పెండరుతోను జతపర్చవలెను.

ఇతర వివరములు స్పెషల్ యింజనీరు గారిద్వారా తెలుసుకోవచ్చును.

మద్రాసుకార్పొరేషను, రిప్పన్ బిల్డింగ్సు, మద్రాసు 7-12-1942. } ఓ. పుల్లారెడ్డి, కమీషనరు.

నోటీసు

ఇందువల్ల మడకశిరా తాలూకు హారేసముద్రంగ్రామం మజరా దొడ్డేపల్లికి చేరిన సర్వేనంబర్లు జమీనాలు 168-2; 598-2; 12-4; 618-1; 613-3; 625-1; 626-4; 28-5. ఈ జమీనులు పూర్వాన్ను, పదరి దొడ్డేపల్లి లోవుండు తూర్పుదిక్కు - పడమర రాళ్లరుకందకం - వుత్తరం గిరియప్పవగైరాలు ఇల్లు దక్షిణం పుకునరం నరసప్ప పురం వుండయిల్లు యీ చెక్కుబందిగ్రహగల తూర్పు వాకిలిగల ఇల్లు ఇదిన్నియు నా స్వాధీనానుభవంలో వుండినంత ఆస్తులు, దొడ్డేపల్లి పుప్పర లింగప్పయిన నా తమ్ముడు భార్య లక్ష్మక్కర నామకార్థంగా పట్టా వుండినది. ఆపేరు ఏమాత్రమాత్రము అనుభవం లేదు. ఆస్తులు అన్నియు నాకు చెందినవి. మీకు కాని ఇతరులు రైయ్యరికి కాని దానకు, విక్రయానులు చేయను హక్కు లేదు. ఇతరులు యెవ్వరైన ఆస్తిగా పొందివుండిన ఇకముందు పొందినగాని చెల్లనేరదు.

సదరి లింగప్పకొమారుడు
ఉప్పరిహనుమంతప్ప,
దొడ్డేపల్లి,
హారేసముద్రంగ్రామం మజరా,
మడకశిరా తాలూకా, అనంతపురంజిల్లా

రాష్ట్ర, గర్భము ... 4, 5, ... "రుతు ప్రభ", ... రు. 2/- పోస్టేజి 0-8-0

స్థాన నిరోధము ... "అర్థవ" ... రు. 1-8-0. పోస్టేజి వేరు.

వ్రణం. ... "అర్థవ" ... రు. 3/- పోస్టేజి 0-8-0.

KAVIRAJ R. CHAKRAVARTHY,
Sobendra Ghosh Road (A,P.M.) Calcutta.
Phone South 333.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ మార్గశిర శు॥ ద్వితీయ 1942 సం॥ డిసంబరు 9 బుధవారం

బు॥ ద్వి రా 8-37 మూ రా 7-51 వర్జ్యం సా 6-19 మొ 7-49 కు.

శు. తృతీయ డిసంబరు 10 గురువారం

గు॥ తృ రా 1-14 పూ సా 6-11 వర్జ్యం రా 1-35 మొ 3-4 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ డిసంబరు 8 తేది మంగళవారము

ఎవరైతే నేం?

రాజకీయాల్లో కూడా జ్యోతిష్కులకు లోటు లేదు. రాజప్రతినిధి నియామకాన్నిగురించి ఇటీవల లండను విలేఖరులు వారాని కొకొత్తపేరు సూచిస్తూ వచ్చారు. ఈ పేర్లల్లో ప్రసిద్ధమైనవి కొన్ని, అప్రసిద్ధమైనవి కొన్ని. అదివరకు సూచింపబడినవాటికి తోడు, సర్ ఆర్చిబాల్డు సింక్లెయిర్ గారి పేరును కూడా కొత్తగా చిత్రాలో కెక్కించారు. ఐతే, బ్రిటిషు ప్రభుత్వం వారు మాత్రం ఈ విషయంలో తమ నిర్ణయాన్ని ఆఖరువరకూ అతిగోప్యంగా వుంచారు.

లిన్‌లిత్‌గో ప్రభువే మళ్లీ మరొక ఆరుమాసాలవరకు రాజప్రతినిధిగా నియమించబడ్డాడు. లండను విలేఖరుల జోస్యం యావత్తు తల్లకిందైంది. లిన్‌లిత్‌గో ప్రభువు భారత రాజప్రతినిధిగా వచ్చి 1943 ఏప్రిలుతో ఏడేండ్లు నిండుతవి. ఈ కొత్త ప్రకటనవల్ల 1943 అక్టోబరు వరకూ లిన్‌లిత్‌గో ప్రభువు అధికారం పొడిగించబడ్డది. వీరి వుద్యోగ కాలపరిమితిని హెచ్చించటానికి ఇది మూడోమారు.

లిన్‌లిత్‌గో ప్రభువు రాజప్రతినిధి పదవికి నియమించబడిన కొత్తల్లో భారతీయులు చాలామందిలో కొత్తకొత్త ఆశలు రేకెత్తించాడు. గాంధిమహాత్ముడు మొదలుకొని భారత నాయకులనేకమందితో మైత్రిని నెఱపటం వల్ల నేమి, అంతకు మునుపు వ్యవసాయ రాయల్ కమిషను అధ్యక్షుడుగా వచ్చి భారతదేశ పరిస్థితులను బాగుగా తెలుసుకొని వుండటంవల్ల నేమి, భారత పశుసంపదను అభివృద్ధి చేయటంలో అసాధారణమైన శ్రద్ధను, వుత్సాహాన్ని కనబరచటంచేత నేమి, లిన్‌లిత్‌గో ప్రభువు భారతజన సామాన్యం యొక్క దృష్టి నాకర్షించాడు. కాని, పైకి ఈత డెంత సౌమ్యంగాను, సరళంగాను, ఉదారంగాను కనుపించాడో లోన అంత బింకంగాను, అంత కఠినంగాను, అంత అధికార దర్పంతోను ప్రవర్తించినట్టు ఈ యేడేళ్లల్లో అనేక సందర్భాల్లో వెల్లడైంది. తన హయాంలో కాంగ్రెసు నాయకులు ఏడెనిమిది రాష్ట్రాల్లో మంత్రులై వుండి పరిపాలనను కొనసాగించడం చూశాడు. తన హయాంలోనే వాళ్లు కారాగారబద్ధులవటం కూడా కాంచాడు. భారత రాజప్రతినిధి అనుభవించే అధికార దర్పం నియంతలను కూడా కన్నెర్ర జేస్తుంది అని ఒకప్పుడు విన్‌స్టన్ చర్చిల్‌గారన్న మాటలు ప్రస్తుతం లిన్‌లిత్‌గోగారి పట్ల అక్షరాలా నర్తిస్తవి.

లండను విలేఖరులచే మనకందజేయబడిన జాబితాలోని తక్కినవారెవ్వరూ రాజప్రతినిధిగా నియమించబడకపోవటం గాని, లిన్‌లిత్‌గో ప్రభువే మరికొంతకాలం వుండటం గాని భారతీయులకు విచారహేతువు గాదు; సంతోషకారణమూ కాదు. భారతదేశంపట్ల బ్రిటిషు ప్రభుత్వంయొక్క వైఖరి మారనంతవరకూ, చర్చిల్ ఎమెరీ ప్రభృతులు బ్రిటిషు మంత్రివర్గానికి సూత్రధారులై వుండేంతవరకూ, రాజప్రతినిధి రాముడైనా వొకటే, రావణుడైనా వొకటే. భారత ప్రభుత్వంలోని ప్రధాన అధికారపదవులు అన్నీ కన్నర్వేటివు పక్షంవారికే కట్టబెట్టబడుతున్న వని కార్మికపక్ష పత్రిక 'డెయిలీ హెరాల్డు' ఎంత ఆక్షేపించినా, భారతస్వాతంత్ర్యాశయాలను అణచివేయడంలో బ్రిటిషుమంత్రివర్గానికి సర్వథాలా సాయపడిన బ్రిటిషు కార్మికపక్షం నుంచి భారతీయులు ఎక్కువ ఆశించదగిం దేమీ వుండదనీ, భారతీయులకు కన్నర్వేటివులైననూ, కార్మికపక్షంవారైననూ వొకటే అనీ ఏనాడో రుజువైంది.

భూమిసిస్తు రెమిషన్లు

మద్రాసు ప్రభుత్వంవారు యీ ఫసలికి కూడా యేదో విధంగా యిస్తుం లేకుండానైనా, ఇప్పటికి నాలుగేండ్లనుంచి యిస్తున్న 75 లక్షల రెమిషను యీయటానికి నిశ్చయించినట్లు నిన్న చేసిన ప్రకటనబట్టి తెలుస్తుంది. "రైతులు ఈ ఫసలీలో ధరల పెరుగుదలవల్ల కలిగిన లాభాలను పూర్తిగా అనుభవించటానికి అవకాశము యియ్యటానికి ఈ ఫసలీలో గూడా భూమిశిస్తు రెమిషన్లను యిస్తున్నాము." అన్నారా ప్రకటనలో. ధాన్యానికి యితర అపరాలకు, వేరుశెనక్కు, కొబ్బరికి, పత్తికి ధరలు పెరగటం చే ఉత్పత్తిదారునికి మంచి అనుకూలమైన సమయ మిది అని యీ రెమిషన్లను యీ ఫసలీలో నే మానేయడం న్యాయమనిఅనుకున్న ప్రభుత్వంయెట్లాగో మళ్లీ యిచ్చింది.

కాని ప్రభుత్వంవారు అనుసరించిన పంథా యేమాత్రం సబబైంది కాదని ఈ రెమిషన్ల చరిత్ర నొక్కి చారి స్థూలంగాచూస్తేనే తెలుస్తుంది. భూమిసిస్తులను సగానికి సగం తగ్గించాలని, భూమిసిస్తు విధానం ఒకటి యేర్పడాలని 1930 లో ఆర్థిక మాంద్యం యేర్పడక ముందునుంచే భూస్వాములు రైతులు అందోళన చేస్తూ ఉన్నారు. రైతు ఋణభారమెక్కువవటంతో దాన్ని తగ్గించాలని చేసిన ప్రయత్నాలకు దోడు భూమిసిస్తు భారం గూడా తగ్గిస్తేనే గాని రైతు కోల్కోలేడు. అట్లా తగ్గించటానికి జరగాల్సిన ప్రయత్నాలలో 1937 లో సర్ మార్సు బాంక్సు కమిటీ నియామకం ఒకటి. వారు నివేదించిన నివేదిక మీద యింతవరకు ప్రభుత్వంవారెట్టి ఉత్తరువులను జేయలేదు. వారు ఈ 75 లక్షల దాపుకు తగ్గించి దాన్ని ఆధారంగా చేసుకొని యికముందు భూమిసిస్తులను తగ్గించాలని నివేదించారు. ఆ విషయం ఆలోచించకుండానే యింతవరకు ఆ 75 లక్షల రెమిషను మాత్రం యిస్తున్నారు. ఇది గుడ్డిలోమెల్ల కొంతవరకు మంచిదే. ఇప్పుడు ప్రభుత్వంవారు యీ సంవత్సరం చేసిన ఉత్తరువు చూస్తే యీ గోడు గూడా ముందునుంచీ అసలే పోతుందేమో అనిపిస్తుంది. ఈ యేడే పోతుందేమో అని ప్రభుత్వమువారికి హెచ్చరికలు చేయగా చివరకు నిలిచింది.

వరోనెజు రంగంలో యుద్ధారంభము

రెజెవు వెలికీల్యూకీలను పట్టుకొనుటకు రషియనుల కార్యక్రమము

యూరల్ పర్వతప్రాంతంలో రషియను యుద్ధపరిశ్రమల అభివృద్ధి

మాస్కో, డిశంబరు 7:—

వరోనెజు రంగంలో రషియనులు యుద్ధము ప్రారంభించినట్లు జర్మనులు చెప్పిరి.

మాస్కో, స్మాలెన్సుక్ రంగములలో రెజెవు వెలికీల్యూకీలను పట్టుకొనుటయా, స్టాలిన్‌గ్రాడురంగంలో స్టాలిన్‌గ్రాడుకు పడమర డాన్‌నాల్గాలముగ్ధ చిక్కుకొన్న శత్రుసేనను నాశనముచేసి స్టాలిన్‌గ్రాడుకు దక్షిణమున కలాముక్ ప్రదేశమును శత్రురహితమొనరించుటయా ప్రస్తుతము రష్యనులకు ప్రధానలక్ష్యము లని స్పష్టపడినది.

వరోనెజు రంగం

స్టాకుహోం, డిశంబరు 7:—

స్టాలిన్‌గ్రాడు రంగమును దాటగానే ఉత్తరమునవున్న వరోనెజు రంగం ప్రాముఖ్యమునకు వచ్చినట్లున్నది. రషియను లిచ్చట యుద్ధము ప్రారంభించినట్లు జర్మను రేడియో ప్రకటించెను. మంచు తెరల మరుగునుండి కొన్నిచోట్ల రషియను పటాలములు త్రోసికొని వచ్చెనని జర్మనువార్తలు తెలుపుచున్నవి. పటాలములనగా చిన్న పైనికదళములే కనుక ఇప్పుడు ఇచ్చట యుద్ధము ఇంకను ప్రారంభదశలో నున్నదనియా రషియనులు పెద్దసేనలను చేర్చి సిద్ధముగా వెనుక ఉంచినను శత్రువుతో పోరుటకు ప్రస్తుతము కొద్దిగా సేనను పంపుచున్నారనియా ఊహించవలసియున్నది.

మాస్కోరంగం

మాస్కో, డిసెంబరు 7:—

మాస్కోరంగంలో శత్రువులపు తిరుగుబాడులను మరలించి రషియనులు మరికొంత దూరము ముందుకుపోయిరి. శత్రురక్షణలలో ప్రవేశించిరి. వెయ్యిమంది జర్మనులు మృతి పొందిరి.

రెజెవు పట్టణమును చుట్టుముట్టి జర్మనులచేతిలోనుండి దానిని లాగికొను ప్రయత్నము విధివిరామము లేకుండ జరుపబడుచున్నది. జర్మను ప్రతిఘటనము అడ్డు వచ్చుటలేదు.

యుద్ధం ఆరంభమైనప్పటినుంచి ధాన్యం మొదలైన వాటిధరల పెరుగుదలనే ప్రభుత్వంవారు చూస్తున్నారు గాని రైతు తనకు అందుమూలంగా వచ్చే డబ్బుతో కొనుక్కోవలసిన జీవితావసరాలకు యెంత ఖర్చుపెట్టుకోవలెనో, వ్యవసాయం ఖర్చులు యెంత పెరిగినయో, శిస్తులుపోగా యేమి మిగులునో ఆలోచించినట్లులేదు. వ్యవసాయపు పనిముట్లకు గావలసిన యినుము ప్రియమైంది. బట్టలు ప్రియమైనవి. ఇంట్లో దీపానికి గతిలేని రైతు లెందరో ఉన్నారు. పరిస్థితు లీవిధంగా ఉండగా ధరలపెరుగుదలతో రైతు కేమో ఒరిగిపడ్డదని అనుకోటం వట్టి భ్రమగాని యింకోటి కాదు. అయినా యీ ధరలు నిలకడగా ఉంటయ్యని చెప్పటంయెట్లా? ప్రభుత్వంవారే కంట్రోలు చేయవలసిన అవసరం రావచ్చు. పత్తి ధర పెరుగుతుం దనుకుంటే యివ్వాళ తగ్గిందనే వార్త వచ్చింది. ఇట్లానే రేపువేరుశెనగధర తగ్గవచ్చు. ఈధరల హెచ్చుదలనిచ్చినా మధ్యవారు లాభాలు పొందుతారేమో గాని చెమట నోడ్చి వ్యవసాయం చేసిన రైతుమాత్రం కాదు. అందుచేత ప్రభుత్వంవారు ధరల పెరుగుదలను ప్రమాణంగా తీసుకొని, యితటితో ఆర్థికమాంద్యమంతా పోయిం దనుకొని సిస్తు రెమిషన్ల విషయంలో యీ సంవత్సరాని కేదో మెహర్బాణీగా సౌకర్యం చేసినట్లు తలంపరాదు. ప్రభుత్వం భూమిసిస్తు విధానంలో మార్పు రావలెనని యిదివరలో యెన్నిసార్లో మేము సూచించాము. ఈ రెమిషన్ల ప్రాలిపదికనే ఉంచి ఆ విషయం ఆలోచించటం ప్రభుత్వధర్మం.

స్మాలెన్సుక్ రంగం

స్మాలెన్సుక్ రంగంలో వెలికీల్యూకీలను పట్టుకొనుట రషియనుల ప్రధానలక్ష్యము. దీనిని, మాస్కోరంగములోని రెజెవునుకూడ వశపరచుకొన్నచో వాటిమధ్యన ప్రదేశము యావత్తుకూడ సులభముగా వారిస్వాధీనమునకు వచ్చును. అనగా వెలికీల్యూకీ నుండి మాస్కోరంగములోని రెజెవువ్యాస్మాలవరకుగల త్రికోణాకార ప్రదేశము యావత్తు వారిదియగును. ఇది చాలా గొప్పలాభమని చెప్పకతప్పదు. కాని దీనిని పొందుటకు కష్టపడవలసి యుండును.

మాస్కోరంగంలోని వ్యాస్మానుండి స్మాలెన్సుక్‌రంగంలోని స్మాలెన్సుక్ వరకు గల రైలుమార్గమును ఛేదించు నుద్దేశ్యముతో రెజువుకు నైరృతిగాను బియెలికి చుట్టుప్రక్కలను రషియను సంరంభము ప్రారంభమైనది.

రెజెవు - వెలికీల్యూకీ

రెజెవుకు పడమర, రెజెవుకును వెలికీల్యూకీకిని మధ్య శత్రువు 20 పార్లు గావించిన తిరుగుబాడులను మరలించి క్రొత్త స్థలములను రషియనుసేన ఆక్రమించ గలిగెను. వీటిలో రెండు అతిముఖ్యమైన జర్మను స్థావరములు కలవు.

వెలికీల్యూకీవద్ద

వెలికీల్యూకీని నాలుగువూలల నుండి పరివేష్టించు రషియనుల కార్యక్రమము క్రమముగా విజయవంతముగా సాగుచున్నది. మరికొన్ని చుట్టుప్రక్కలగ్రామములు వారు పట్టుకొన గలిగిరి.

యుద్ధ క్రీడత

రెజెవుకు పడమర 90 నిమిషములనేపు ఫిరంగిగుండ్లు ప్రేల్చినతత్వాత గాని ఒక స్థలము రషియనులకు లొంగలేదు. దీనిని బట్టి స్మాలెన్సుక్ రంగంలో యుద్ధ మెంత తీవ్రముగా నున్నదో ఊహించవచ్చును.

స్టాలిన్‌గ్రాడు రంగం

స్టాలిన్‌గ్రాడుకు పడమర రషియనులు కొటల్నికోవోకు సమీపమున డాన్‌వంపును దక్షిణపుకొనవద్ద దాటినట్లు బయలువెడలినవార్తకు ఆధారము కనుపించదు. స్టాలిన్‌గ్రాడుకు దక్షిణమున కలాముక్ ప్రదేశమును శత్రురహితమొనరించుటలోనే ప్రస్తుతము వారు నిమగ్నులై యున్నారు. ఇచ్చట క్రాస్నాడారుకుపోవు రైలుమార్గమున జర్మనులకు విశేషనష్టము పాటిల్లినది. సుమారు 50 టాంకులు శిథిలములై యుద్ధస్థలములో పడియున్నవి. చాలాకోటలు జర్మనులపట్టునుండి జారిపోయెను.

రషియను ప్రకటనలో ఇట్లు కలదు:—

"ఒకచోట మాకాల్బలదళమును విశేషజేయుటకై పనిబూనిన శత్రుటాంకుదళము మాతిరుగుదాడిఫలితంగా సర్వనాశనమైనది.

స్టాలిన్‌గ్రాడు రంగంలో నిన్న ఒక్కరోజున, 1600 మంది శత్రుపైనికులు తెగటార్చితి.

డాన్‌వంపు తూర్పుతీరమున జర్మను టాంకుదళముల కాల్బలముల తిరుగుదాడుల సంరంభమును భగ్నముచేసితిమి."

స్టాలిన్‌గ్రాడున కుత్తరమున టాంకుదళములతో సహాయముతో శత్రువు తన మగటిమి కనబరచియు చివరకు వెనకకు తగ్గవలసి వచ్చెను.

స్టాలిన్‌గ్రాడునగర సమీపమున జర్మనులు ముఖ్యస్థావరములలో స్థిరపడి తీవ్రముగా ప్రతిఘటించుచున్నట్లు రషియను రేడియో తెలిపినది. శత్రువు ప్రయోగించు ఫిరంగుల మరఫిరంగులనుండ్లు పరంపరల కోర్చి ఒక గ్రామములో ప్రవేశించిన తర్వాత గ్రామవీధులలో మరల పోరాటము సాగించి కొనిజర్మనులను రషియనులు తరిమివేయ గలుగలేదు.

స్టాలిన్‌గ్రాడు నగరములో ఉత్తర భాగమున ఫ్యాక్టరీల ప్రదేశంలో ఉభయపక్షములవారు కొట్టుకొనుచున్నారు.

టాబూర్బావద్ద టాంకుయుద్ధము

జర్మనుసేనల వెనుకగా బ్రిటిషు సైనికదళములు

డాకరు నౌకాశ్రయమును మిత్రమండలి ఉపయోగించుటకు ఒడంబడిక

లండన్, డిశెంబరు 7:—

ట్యూనిసు సమీపమున గల ముఖ్యస్థలమగు టాబూర్బావద్ద జర్మనులు టాంకుదళములను తెప్పించి. వాటితో ఘోరయుద్ధము సాగుచున్నది.

లండను, డిసంబరు 8:—

ట్యూనీసియాకు క్రొత్త మిత్రమండలి సేనలు వచ్చినవి. వాటిలోకొంచెం భాగము టాబూర్బావద్దకు తెప్పింపబడెను" అని బిబీసీ రేడియో ప్రకటనలో కలదు.

ట్యూనీసియాలో పోరు జర్మను సేనలకు సేనానియగు రెమ్మెలు రోమెలుకు ఏ విధముగాను తీసిపోవు అతను కాదు. తెలివితేటలలోను నక్కజిత్తులలోను అతనితో సమానుడు. జర్మను బలముయొక్క తీక్ష్ణత ఏ మాత్రము తగ్గలేదనుటకు టాబూర్బావద్ద జరుగు టాంకుయుద్ధము నిదర్శనము. ఈ యుద్ధ మింకను ముగియలేదు.

జర్మనుల ఇబ్బంది

జర్మనుల కొక్క ఇబ్బంది మాత్రము కలదు. టాంకుదళములు జొరబడి మందుకు పోయినను, వాటితో కూడా జొరబడుటకు తగినంత కాల్బలములేదు. కాల్బలమునకు ఫిరంగులు విశేషముగాలేవు. కాని యెక్కువసేన ఉండియు, ట్యూనీసియాలో ప్రయోజనములేదు. అచ్చటి నేల ఆకృతిగానున్నది దాడి సమపుటకై యెక్కువ సేనలు వచ్చుటకనుకూలముగా లేదు. కొద్ది సేనల సహాయముతో ముఖ్యస్థలములను ఎదిరిదాడుల నుండి రక్షించుకొనుట కనువుగానున్నది.

జర్మనసేనల వెనుకగా బ్రిటిషుదళములు

జర్మనుసేనల వెనుకగా బ్రిటిషు సైనికులు విమానములనుండి ఆకాశగొడుగులద్వారా దిగుచున్నారు. నావలమీదను పడుచున్నారు. కోస్తావద్దనిగి శత్రువుతో పోరుచు 7 మైళ్లు దక్షిణమువరకు త్రోసికొనిపోయిరి

మిత్రమండలి విమానదాడులు

బ్రిటిషు ప్రకటన:—

"ట్యూనిసు బిజర్టాలపైన మిత్రమండలి విమానములు బాంబులు వేసినవి. బిజర్టావిమానాశ్రయముపైన రెండుసార్లు దాడిజరిగెను. ట్యూనిసురేవుకు, రేవులోనున్న ఓడకు రైల్వే పెట్టెలకు దెబ్బతగిలెను.

బ్రిటిషు స్థావరములపైకివచ్చిన శత్రువిమానములలో నాలుగు కూలినవి."

పడమటి ఆఫ్రికాలో ఫ్రెంచిరాజ్యమునకు చెందిన ఫ్రెంచి వచ్చిమఆఫ్రికాలో ఓడంబడికర్నరగు బాయిసన్‌గారితో ఉత్తరాఫ్రికాకు అమెరికను సర్వసేనానియగు ఈసెన్‌హోవరుగారు ఒడంబడిక చేసికొనిరి. ఒడంబడిక ప్రకారం డాకరు నౌకాశ్రయమును మిత్రమండలి యుద్ధావసరములకుగాను ఉపయోగించవచ్చును. అమెరికా సంయుక్తరాష్ట్రములనుండి మధ్యధాన్యమునకు పోవు అమెరికను విమానములు పశ్చిమాఫ్రికాలోని విమానాశ్రయములలో దిగవచ్చును. వాటిని వాడుకొనవచ్చును.

ఇచ్చటి ఫ్రెంచి రాజ్యములలో ఇంతవరకు నిర్బంధమునందుంచిన మిత్రమండలి నావలను నావికులను విడుదలచేసెదరు. ఇవి ఆ ఒడంబడికలోని ముఖ్యమైన షరతులు. ఇచ్చటి నావలు డార్లనుగారి అధీనమందున్నవని నోర్వేగారు చెప్పిరి.

కాకససు రంగం

కాకససు పడమటి భాగమున టుయెప్సీకి ఈశాన్యమున ఇంకను యుద్ధము జరుగుచున్నను రషియనులదే పైచేయిగా నున్నదనుటకు నిదర్శనములు కలవు. కొండల మీదుగా టుయెప్సీరేవునకు రాజాచిన జర్మను పర్వతసేనల డివిజనులు అనేకము సర్వనాశనమై ఇప్పుడు నామమాత్రముగా నున్నవి.

కాకససు తూర్పు భాగమున నాల్చిక్ వద్ద యుద్ధము తలచూపెను.

రషియా యుద్ధపరిశ్రమలు

గనులనుండి తీసిన ఇనుము మొదలగు లోహములను శుద్ధిచేయు బ్రహ్మాండమగు కర్మాగారము యూరల్ పర్వత ప్రదేశములో మాగ్నిటాగోర్స్కులో రషియనులు ఏర్పరచుకొనిరి. యూరోపు అంతటికి ఇది పెద్దది. 1840 క్యూబిక్ మీటర్ల పరిమాణము కలది. మాగ్నిటాగోర్స్కు ఇనుము ఊరుకు పరిశ్రమలకు కేంద్రము.

4 జర్మను సప్లయివాహనములు ధ్వంసమైనవి.

చలికాలం-జర్మనుల ఇబ్బందులు

జర్మను రేడియో యెన్ని బడాయిలు పలుకుచున్నను జర్మను సైనికులపై చలికాలమునకు తగినదుస్తులు లేవు. బూట్సు చుట్టుపేలికలు చుట్టుకొని ఆపేలికలనిండ ఎండుగడ్డి దోపుకొనవలసినదని జర్మను సైనికోధికారులు వారికి సలహా లిచ్చుచున్నారు.

వరోనెజు రంగంలో యుద్ధారంభము

టాబూర్బావద్ద టాంకుయుద్ధము

జర్మనుసేనల వెనుకగా బ్రిటిషు సైనికదళములు

డాకరు నౌకాశ్రయమును మిత్రమండలి ఉపయోగించుటకు ఒడంబడిక

ద. ఆ. లో భారతీయుల పౌరసత్వహక్కులు

(88)

యుద్ధంవరకు వేచియుండ సిద్ధముగానున్నారు

సర్ షాఫట్ అహమ్మద్ ఖాన్ ప్రకటన

జహాన్‌సబ్గ్, డిశంబరు 7:—

సంపూర్ణ పౌరసత్వ హక్కులు కోర, దక్షిణఆఫ్రికాయందలి భారతీయులు యుద్ధానంతరమువరకు వేచియుండ సిద్ధముగా నున్నారని నేడు ట్రాన్సువాలు అడ్మినిస్ట్రేటర్ - జనరల్ పెన్నార్‌గారి గౌరవార్థమై ట్రాన్సువాలు ఇండియన్ కాంగ్రెసువారు గావించిన విందులో హైకమిషనరు సర్ షాఫట్ అహమ్మద్ ఖానుగారు చెప్పిరి.

మరియు ఆయన యిట్లు చెప్పెను:—

దక్షిణ ఆఫ్రికాయందలి ఐరోపీయులకు భారత సాగరకత, జ్ఞాపెట్టిదో తెలియక పోవుటవల్ల వారు భారతీయులను యిబ్బందులపాలు చేయుచున్నారు. భారతదేశము అభివృద్ధికాకుండ మనుష్యదిన్న పామువలె వుండటమనగా భారతీయుల కష్టములకు అంతవరకు కారణము. భారతీయులకు దక్షిణ ఆఫ్రికావాసుల ప్రేమ కలదు. దక్షిణ ఆఫ్రికాజాతిని రనిపించుకొనుటకు వారు గర్వించుచున్నారు. భారతీయులకు మంచి కట్టుదిట్టములు కల సంస్థలదు. సంపూర్ణ పౌరసత్వహక్కులు కోరుటకు వారు సిగ్గుపడుచున్నారు. కాని యుద్ధసమయములో యిట్టి కోర్కె కోరుటకు వీలులేదు. భారతీయులు ఈ విషయమును సంపూర్ణముగా గ్రహించుచున్నారు. ఇట్టి కోర్కె కోరుటకు యుద్ధానంతరమువరకు వారు వేచియుండ సిద్ధముగానున్నారు.

ఢిల్లీలో ప్రిసెన్సర్‌షిప్ రద్దు

న్యూఢిల్లీ, డిసంబరు 7:—

ఢిల్లీ చీఫ్ కమిషనరు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:—

ఢిల్లీరాష్ట్రంలో భారతరక్షణ నిబంధనక్రింద ఉద్యమానికి సంబంధించిన వార్తలన్నీ అందు ప్రత్యేకం నిషేధింపబడ్డ ఉద్యోగికి ముందు ప్రతికా సంపాదకులు ప్రచురణకర్తలు చూపించవలెననే నిబంధన ఈ ప్రకటన వెలువడినదేదీనుండి రద్దుఅయిన దని తెలుపుటకు సంతోషించుచున్నాము.

కారొర్పేషను పాఠశాలలోని కూరగాయల అమ్మకం

మద్రాసు, డిసెంబరు 8:—

కార్పొరేషనువారు యిపుడు డా॥ సి. నటేశ మొదలియారు పార్కులో కూరగాయలను పండించి వాటిని త్యాగరాయ నగరు మార్కెటులో అమ్ముచున్నారు.

కడపటి వార్తలు

లండను టైమ్సు వ్యాఖ్య

లండను, డిశెంబరు 8:—

ఎవరినో లొత్తనాని తొందరపడి నియమించకుండా మూడోసారి లిన్లిత్‌గోప్రభువే వైస్రాయిగా ఉండేటట్టు కాలపరిమితి హెచ్చించినా యీ అయిదారు మాసాల్లో తగినవారిని నియమించేలోగా భారతీయులకే అధికారం అప్పగించడం చేయటానికి తగిన ఐక్యం భారతీయులలో యేర్పడేటట్లు లిన్లిత్‌గో ప్రభువు ఎటుపక్కతాడను కొంటూనున్నా, బాధ్యత అంతా పార్లమెంటుమీద బ్రిటిషు ప్రభుత్వముమీద ఉందనిన్ని లండను టైమ్సు వ్రాసింది.

ధన్వంతరి ఔషధాలయం

కవిరాజు ఏ. ఎస్. రావు బెజవాడ.

పిల్లల జ్వరాలన్నీ, సమస్త వ్యాధులను నివారించి ఫీజు బాగుచుస్తుంది.

గోపాల్సు పొడిన.

గవాచేసినను నిర్మూలిలిపలేయునది.

గోపాల్సు లింబము పిల్సు.

కృష్ణాజిల్లా-బెజవాడలో వారగన్నయ్య, బెజవాడ.

అమ్మకానికి సిద్ధం

పొగాకు థర్మామీటర్లు

అమెరికాలో తయారుకాబడిన పైలెకు కంపెనీవారి నాణ్యమైన థర్మామీటర్లు యిప్పుడే వచ్చినవి. వర్తకులకు టోకుధరలకు యివ్వబడును.

THE ANDHRA SCIENTIFIC CO., LTD., MASULIPATAM.

సలహా:—

పండిత ఇ. ఎస్. గోవన్

నాడీపరీక్ష నిపుణులు

